క్లుప్తంగా

గ్రామాల్లో ప్రశాంత వాతావరణం నెలకొల్పాలి

సీఐ ఆంజనేయులు



పిడుగురాళ్ల : గ్రామాల్లో ప్రశాంత వాతావరణం నెలకొల్పాలని పట్టణ సీఐ ఆంజనేయులు అన్నారు. పట్టణంలోని బ్రాహ్మణపల్లి, కామేపల్లి గ్రామాల్లో సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఆదివారం గ్రామాల్లో అవగాహనా సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఎవరూ గొడవలకు దిగవద్దని, రాజకీయాల పార్టీల పేరుతో గొడవలకు దిగితే సహించేది లేదన్నారు. అందరు ప్రశాంతంగా ఎన్నికలకు సహకరించాలన్నారు. ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ పఠాన్ రబ్బానీ ఖాన్ పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిపై దాడి హేయమైన చర్య



పిడుగురాళ్ల : ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిపై దాడి హేయమైన చర్య అని వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహిస్తున్న బస్సు యాత్రకు ప్రజల నుండి విశేష స్పందన రావడంతో ఓర్వలేక ప్రత్యక్ష దాడులకు దిగుతున్నారన్నారు. దాడి చేయడమే కాక హేళనగా మాట్లాడుతున్నారని, గతంలో చంద్రబాబుపై అలిపిరిలో దాడి జరిగితే ఎవరైనా హేళనగా మాట్లాడారా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కత్తెరపు వాసుదేవరెడ్డి, కొక్కెర శ్రీను, పసుపులేటి ఆనంద్, జడ శ్రావణకుమార్, న్యాయవాది దారా చెన్నయ్య, నూనె యాకోబు, టౌన్ యూత్ అధ్యక్షులు మందా సుధీర్, ఎస్సీ సెల్ అధ్యక్షులు కాలే మాణిక్యరావు, మందా మోహన్, డేగల రామారావు, కేతుపల్లి రత్నబాబు, పసుపులేటి అనిల్‌కుమార్, డేగల యోహాన్ తదితరులు ఉన్నారు.

ప్రతి ఒక్కరూ దేవునిపై విశ్వాసంతో జీవించాలి



విజయపురి సౌత్ : ప్రతి ఒక్కరూ దేవునిపై విశ్వాసంతో జీవించాలని సాగర్‌మాత ఆలయ విచారణ గురువులు పామిశెట్టి జోసఫ్ బాలసాగర్ ఉద్బోధించారు. ఆదివారం సాగర్‌మాత దేవాలయంలో జరిగిన దివ్యబలిపూజ కార్యక్రమంలో ఆయన భక్తులనుద్దేశించి ప్రసంగించారు. తోటివారిని ప్రేమించటం క్రైస్తవ్యంలో ప్రధానమన్నారు. ఏసుక్రీస్తు చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని సూచించారు. ఏసుప్రభువును ఈ ప్రపంచానికి అందించిన దివ్యమూర్తి మేరిమాత అని కొనియాడారు. దీనికి ముందు పలువురు భక్తులు దేవాలయంలో తలనీలాలు సమర్పించి, కొబ్బరికాయలు కొట్టి మొక్కుబడులు చెల్లించుకున్నారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో జరిగిన తేరు ప్రదక్షణలో పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలు



రెంటచింతల : మండలంలోని పాలువాయి గేటు గ్రామంలోని అయప్పస్వామి ఆలయంలో, స్థానిక శివాలయం ఆవరణంలోని అయ్యప్పస్వామి ఆలయంలో అయ్యప్పస్వామి జన్మదిన వేడుకలను ఆదివారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అర్చకులు నందిగామ శ్రీనివాస్‌శర్మ, వెల్లటూరి నాగేశ్వరశర్మ నేతృత్వంలో అయ్యప్పస్వామిని అలంకరించి వేకువ జామున 5గంటల నుంచి ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు అభిషేకాలు నిర్వహించారు. పాలువాయిగేటు అయప్పస్వామి ఆలయ ధర్మకర్త ఆత్మకూరి అప్పారావు, గుండారాము, గుండా జనార్ధన్‌రావు, సైదులు తదితర పాలకమండలి సభ్యులు వేడుకల ఏర్పాట్లను పర్యవేక్షించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

మాచర్ల : పట్టణంలో పనుల నిమిత్తం వచ్చిన ఓ వ్యక్తి తిరిగి తన స్వగ్రామానికి ద్విచక్ర వాహనం పై వెళ్తున్న సమయంలో క్రేన్ ఢీ కొని మృతి చెందిన సంఘటన అంబేడ్కర్ సెంటర్‌లో జరిగింది. ఆదివారం రాత్రి 9గంటల సమయంలో రెంటచింతల మండలం, తుమ్మకోట గ్రామానికి చెందిన ఆలేటి సామేలు (45) తన ఊరు వెళ్ళేందుకు వాహనం పై వెళుతుండగా వెనుక నుంచి వస్తున్న క్రేన్ తగిలి అక్కడికక్కడే మృతిచెందాడు. వెంటనే విషయం తెలుసుకున్న అర్బన్ సిఐ పి శరత్‌బాబు సంఘటనా స్థలానికి చేరుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

అంబేడ్కర్ ఆశయాలను పాటిద్దాం



విజయపురిసౌత్‌లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద కేక్ కటింగ్ చేస్తున్న మాల మహానాడు అధ్యక్షుడు శ్రీను

గురజాల : డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాలను పాటించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ సిద్దాడపు గాంధీ, సీనియర్ నాయకుడు కొమ్మినేని వెంకటేశ్వర్లు (కేవీ), పట్టణ కన్వీనర్ కుక్కమూడి అన్నారావు అన్నారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఆదివారం అంబేడ్కర్ 133వ జయంతిని పురస్కరించుకుని అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అరికట్ల శ్రీనివాసరెడ్డి, మన్నెం ప్రసాద్, కో ఆప్షన్ మెంబర్ షేక్ పీర్ అహ్మద్, మాజీ ఎంపీపీ అమరారెడ్డి, మహంకాళీ యశోదదుర్గా, నంద్యాల రామిరెడ్డి, కటికల శిల్వరాజు, శ్రీను, తదితరులున్నారు.

అంబేడ్కర్ ఆశయాలను కొనసాగించాలి

పిడుగురాళ్ల : అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని ఆదివారగ వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో అంబేడ్కర్, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ చల్లా పిచ్చిరెడ్డి, పట్టణ ఎస్సీ సెల్ కన్వీనర్ కాలే మాణిక్యరావు, టౌన్ యూత్ అధ్యక్షులు మందా సుధీర్, కౌన్సిలర్లు కత్తెరపు వాసుదేవరెడ్డి, కొక్కెర శ్రీనివాసరావు, పసుపులేటి ఆనంద్, జడ సురేంద్ర, ప్రముఖ న్యాయవాది ధారా చెన్నయ్య, నూనె యాకోబు, మందా మోహన్, డేగల యోహాన్, డేగల రామారావు, కేతుపల్లి రత్నబాబు, పసుపులేటి అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్‌కు ఘన నివాళులు

విజయపురి సౌత్ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలను విజయపురి సౌత్ లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ లక్ష్మయ్య, విజయపురి సౌత్ మాల మహానాడు అధ్యక్షుడు జూపల్లి శ్రీను, ఏపీఆర్‌డీసీ ప్రిన్సిపాల్ వైఎస్ఎస్ చౌదరి, బొబ్బిలి చంద్రశేఖర్, రాహుల్, చెన్నకేశవులు, ప్రిన్సిపాల్ లక్ష్మి కుమారి, లాంచీ యూనిట్ మేనేజర్ శివారెడ్డి, వీరారెడ్డి, పి నారాయణ రెడ్డి, టి నరసింహమూర్తి, జి ఆండ్రూస్‌బాబు, వంకాయల పాటి రామదాసు, రామారావు, చరణ్, పాండు, సాల్మన్, సువర్ణబాబు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ స్ఫూర్తితో సీఎం జగన్ పని చేస్తున్నారు

దాచేపల్లి : డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ స్ఫూర్తితో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పని చేస్తున్నారని జెడ్పీటీసీ మాజీ సభ్యుడు మూలగొండ్ల ప్రకాష్‌రెడ్డి అన్నారు. అంబేడ్కర్ జయంతి కార్యక్రమాలను



గురజాలలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న నాయకులు

వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యుడు కొప్పుల సాంబయ్య, పట్టణ మాజీ కన్వీనర్ మునగా పున్నారావు, జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ జాకీర్‌హుస్సేన్, మాజీ సర్పంచ్ మందపాటి రమేష్‌రెడ్డి, పార్టీ మండల, పట్టణ కన్వీనర్లు కోట కృష్ణ, షేక్ సుభానీ, మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ ఖాదర్‌భాషా, నాయకులు కొమ్మా కరుణకర్, ముంద్రా శ్రీనివాసరావు, కుందురు తిరుపతిరెడ్డి, వేముల శ్రీహరి, దాచేపల్లి సైదారావు, షేక్ సైదా, గద్దల కిరణ్, కొమ్ము బుజ్జి, అంజి, జంగాల సింగరయ్య యాదవ్ పాల్గొన్నారు.

దళితుల ఆరాధ్య దైవం అంబేడ్కర్

దుర్గి : అంబేడ్కర్ దళితుల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేసి ఆరాధ్యదైవంగా నిలిచారని పలువురు నేతలు పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని కంచరగుంట గ్రామంలోని ఎస్‌సి కాలనీలలో అంబేడ్కర్ 133వ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అణగారిన వర్గాల ప్రజల కోసం రిజర్వేషన్ కల్పించి ప్రపంచంలోకెల్లా ఉత్తమ రాజ్యాంగంగా కీర్తించబడుతున్న భారత రాజ్యాంగం అందించిన చరిత్ర అంబేడ్కర్‌దేనన్నారు. ఈ కార్యక్రమంలో జయరాజు, బొంతా



దాచేపల్లిలోని వైఎస్సార్సీపీ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళ్లర్పిస్తున్న దృశ్యం



జయంతి వేడుకల్లో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ నేతలు

శివకృష్ణ, కలవల వీరగోవిందు, ముచ్చు సుబ్బారావు, కుందుర్తి చెన్నకేశవులు, అంకారావు తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

విజయపురి సౌత్ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని దళిత బహుజనుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు డా. గోదా రమేష్ కుమార్ అన్నారు. అంబేడ్కర్ 133వ జయంతి వేడుకల్లో భాగంగా నాగార్జునసాగర్ విజయపురిసౌత్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్ దేశానికి ప్రపంచంలోనే ఉత్తమ రాజ్యాంగాన్ని అందించి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు రిజర్వేషన్ ఫలాలను రాజ్యాంగంలో పొందుపరిచారన్నారు.

అభివృద్ధికి పట్టం కట్టండి

- ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి పి అనిల్‌కుమార్ యాదవ్
- హైదరాబాద్ ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ఎంపీ అభ్యర్థి, ఎమ్మెల్యే



అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అనిల్‌కుమార్ యాదవ్, కాసు మహేష్‌రెడ్డి

గురజాల : గ్రామాల్లో జరిగిన అభివృద్ధిని చూసి రానున్న ఎన్నికల్లో పట్టం కట్టాలని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి పోలుబోయిన అనిల్‌కుమార్ యాదవ్ సూచించారు. ఆదివారం హైదరాబాద్ మియాపూర్ లోని నరేన్ గార్డెన్స్‌లో జరిగిన గురజాల నియోజకవర్గ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ముందుగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని అంబేడ్కర్ చిత్రపటానికి ఎంపీ అభ్యర్థి పి అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి గ్రామాల్లో జరిగిన మార్పులను దృష్టిలో ఉంచుకోవాలన్నారు. మౌలిక వసతులు కల్పించి సమస్యలను ప్రతి గడపకు వెళ్లి తెలుసుకుని ఆ సమస్యలు పరిష్కరించేలా చర్యలు చేపట్టామన్నారు. వేల కోట్ల నిధులు సమకూర్చి నియోజకవర్గానికి అభివృద్ధి బాటలు వేశామన్నారు. గ్రామాల్లో సచివాలయాలను , రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటుచేసి మండల కేంద్రాలకు వెళ్లకుండా గ్రామంలోనే అన్ని వసతులు కల్పించామన్నారు. వలంటీర్ వ్యవస్థ ద్వారా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడం జరిగిందన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి మద్దతు తెలిపి సీఎంగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని, ఎంపీగా అనిల్‌కుమార్ యాదవ్‌ను, ఎమ్మెల్యేగా కాసు మహేష్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. అనంతరం ఎంపీ అభ్యర్థి పి అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డిని గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ టీజీవి కృష్ణారెడ్డి, నియోజకవర్గ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల పవన్ రెడ్డి, వైఎస్సార్ సీపీ పల్నాడు జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు బాణావత్ మహేష్ నాయక్, వైఎస్సార్ సీపీ రాష్ట్ర సేవాదల్ సెక్రటరీ ఆనం నరేంద్ర రెడ్డి (నాగిరెడ్డి) , హైదరాబాద్‌లో నివాసం ఉంటున్న గురజాల నియోజకవర్గ ప్రజలు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేను సత్కరిస్తున్న యువకులు

ప్రతిపక్షాల కుట్రలను తిప్పికొట్టాలి

- పేద కుటుంబాల నాయకుడు జగన్‌ను సీఎం చేద్దాం
- జగన్‌కు జే జేలు పలకండి.. మీ కుటుంబాలు ఆనందంగా ఉండండి
- ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించిన ప్రభుత్వ విప్ పీఆర్కే



గజమాలతో ప్రభుత్వ విప్ పిఆర్కేను సత్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు

మాచర్ల : ప్రతిపక్షాల కుట్రలను ప్రజలు తిప్పికొట్టాలని పల్నాడు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకష్ణారెడ్డి అన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి మేలు చేసి వారి జీవితాల్ని మార్చాలని తపనపడిన సీఎం జగన్ మోహన్‌రెడ్డి అని చెప్పారు. ఆదివారం మాచర్లలోని 31వ వార్డులో బస్టాండ్ సెంటర్, సవేరా లాడ్జి, ఆసుపత్రుల బజారు, బస్టాండ్ వెనుక భాగంలోని ఎస్‌సి కాలని ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. సీఎం జగన్‌ను ఓడించాలని ప్రతిపక్షాలు కుట్ర చేస్తున్నాయని, దీనిని తిప్పికొట్టే బాధ్యత ప్రతి పేద కుటుంబం పై ఉందన్నారు. ఈ సందర్భంగా ముందుగా ఆయన బస్టాండ్ సెంటర్‌లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ జిల్లా నాయకులు, యువజన సంఘ నాయకులు శివ తేజారెడ్డి, జయసింహారెడ్డి, అశోక్‌రెడ్డి, మందాది కృష్ణారెడ్డి, నట్టువ రాధాకృష్ణ ఆధ్వర్యంలో గజమాల వేసి ఆయనను ప్రత్యేకంగా సత్కరించారు. వార్డులోని మహిళలు హారతులిచ్చి వార్డులోకి స్వాగతించారు. ప్రచార కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డి, మాచర్ల మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన ఏసోబు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాసశర్మ, వైస్ చైర్మన్ పోలూరి నరసింహారావు, మాజీ చైర్మన్‌లు బోయ రఘురామిరెడ్డి, అబ్దుల్ జలీల్, బత్తుల ఏడుకొండలు, కామనబోయిన కోటయ్య, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ యరబోతుల శ్రీనివాసరావు, ఆయా వార్డు కౌన్సిలర్లు కరిముల్లా, బత్తిన వేణు, వేల్పుల గురవయ్య, కో ఆప్షన్ మెంబర్ అల్లి జీవన్, మదన్ మోహన్‌రెడ్డి, పార్టీ అధ్యక్షుడు పోలా శ్రీనివాసరావు, నాయకులు మహిళా అధ్యక్షురాలు ఆదిరాల నాగమణి, నల్ల వెంకటరెడ్డి, పార్టీ నాయకులు అనంతరావమ్మ, నాయకులు పోలు వెంకటరెడ్డి, మారం వాసు, గడ్డం జయపాల్‌రెడ్డి, వార్డుకు చెందిన కృష్ణారెడ్డి, కందుకూరి రత్నరాజు, కందుకూరి మధు, రాధాకృష్ణ, రంగా శ్రీనివాసరావు, ఎం పాపిరెడ్డి, జూలకంటి వీరారెడ్డి, కొండయ్య, చెన్నయ్య, సయ్యద్ ఖాదర్, ఎం శ్రీనివాసరెడ్డి, జలగం శ్రీనివాసరావు, సాదనాల నాగేశ్వరరావు, తండా మొహిద్దీన్, కాంప్లెక్స్ శంకర్, ఆటో సైదా, చిట్టేటి నాగేశ్వరరావు, డ్రైవర్ సైదాతో పాటు వందలాది మంది కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణులకు న్యాయం చేస్తా

- బీసీలంతా జగన్‌కు మద్దతు పలకాలి
- నియోజక వర్గంలో కమ్యూనిటీ హాళ్ళు నిర్మాణం చేస్తా
- ఆత్మీయ సమావేశంలో ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి



ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ పిఆర్కే



ప్రభుత్వ విప్ పిఆర్కేను సత్కరిస్తున్న దృశ్యం

మాచర్ల : రాష్ట్రంలో ప్రతి వర్గాన్ని ఆదుకుంటూ బిసిల అభివృద్ధికి కృషి చేస్తున్న సీఎం జగన్ మోహన్‌రెడ్డికి ప్రతి ఒక్కరూ మద్దతు పలకాల్సిన సమయం ఇదేనని పల్నాడు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. ఏ ఒక్కరూ నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని, మళ్ళీ ఈ రాష్ట్రంలో పేద వర్గాలకు మేలు చేయాలంటే జగన్‌నే సీఎం చేయాలని కోరారు. ఆదివారం విశ్వబ్రాహ్మణ కళ్యాణ మండపంలో ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణంలో విశ్వకర్మ గుడి నిర్మాణానికి తాను చర్యలు తీసుకుంటానన్నారు. నియోజక వర్గంలోని ప్రతి మండలంలో విశ్వ బ్రాహ్మణులకు కళ్యాణ మండపాల నిర్మాణం చేయిస్తానని హామీ ఇచ్చారు. రెంటచింతలలో బ్రహ్మం గారి గుడి అభివృద్ధికి ఎన్నికలు ముగిశాక నిధులు కేటాయించి, ఆధునీకరణ పనులు చేపడతామన్నారు. పట్టణంలోని కమ్యూనిటీ హాలు వివాదాన్ని పరిష్కరిస్తానని, శ్మశానవాటికకు చుట్టూ ప్రహరీ, బోరింగు ఏర్పాటు చేస్తానన్నారు. విశ్వ బ్రాహ్మణులకు బంగారం, కార్పెంటర్ పనులు పనిచేసే ప్రతి ఒక్కరికీ చేయూత అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కటకం నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి తాళ్ళూరి మోహన్‌బాబు, సంఘ పెద్దలు రవిబాబు, కూరెళ్ళ వీరబ్రహ్మచారి, శ్యాంసుందరం, ఎం బ్రహ్మయ్య, సిద్దేశ్‌చారి, పలువురు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ పిఆర్కేను అభినందించి సత్కరించారు.

అగ్నిమాపక వారోత్సవాలు జయప్రదం చేయండి

పట్టణ అగ్నిమాపక అధికారి కె సునీల్ కుమార్

మాచర్ల : వేసవికాలంలో అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్త పడాల్సిన అవసరముందని పట్టణ అగ్నిమాపక అధికారి కె సునీల్ కుమార్ అన్నారు. ఆదివారం అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహనా సమావేశంలో ఆయన మాట్లాడారు. అగ్ని ప్రమాదాలు జరగటానికి కారణాలు, తీసుకోవాల్సిన చర్యల గురించి వివరాలను తెలిపారు. వారం రోజుల పాటు అన్ని వర్గాలను చైతన్యపరిచేందుకు ప్రతి ఏడాది ఏప్రిల్ 14 నుంచి అవగాహనా వారోత్సవాలు నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన న్యాయవాది కె డేవిడ్ రాజు అంబేడ్కర్ చిత్రపటానికి సునీల్‌కుమార్‌తో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు.

టీడీపీ, జనసేన నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక



దుర్గి : సామాజికంగా, రాజకీయంగా అణగారిన వర్గాలకు అండగా నిలుస్తున్న వ్యక్తి ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి అని ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం కంచరగుంట పంచాయితీ పరిధిలోని మంగాపురం తండా గిరిజన కుటుంబీకులు, కంచరగుంటకు చెందిన వివిధ వర్గాల వారు టీడీపీ, జనసేన నుంచి వైఎస్సార్‌సీపీలోకి చేరిన సందర్భంగా ప్రభుత్వ విప్ పీఆర్కే వైఎస్సార్‌సీపీ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు మాదాసు వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ బొంతా కృష్ణ, అరిగెల కొండలు, దేవరకొండ పున్నారావు, మాదాసు వాసు, మాదాసు భిక్షమయ్య, కలవల వీరగోవిందరావు, మోతీలాల్ నాయక్, శ్రీరామమూర్తి, శ్రీనునాయక్, దర్శి సూరి, బాలునాయక్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

గ్రామాల్లో కవ్వింపు చర్యలు సరికాదు

పిడుగురాళ్ల : గ్రామాల్లో కవ్వింపు చర్యలకు తెలుగుదేశం పార్టీ నాయకులు పూనుకుంటున్నారని మండల కన్వీనర్ చల్లా పిచ్చిరెడ్డి అన్నారు. వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ యరపతినేని శ్రీనివాసరావు తుమ్మలచెరువు గ్రామంలో నిర్వహించిన సభ ద్వారా గ్రామాల్లో చిచ్చు పెట్టాలని చూస్తున్నారన్నారు. పచ్చని గ్రామాల్లో ప్రజల మధ్య చిచ్చు పెట్టవద్దన్నారు. ఎంపీపీ అల్లు పిచ్చిరెడ్డి, వైస్ ఎంపీపీ గార్లపాటి వెంకటేశ్వరరెడ్డి, మాజీ సర్పంచ్ ముత్యం ఉమామహేశ్వరరెడ్డి, గున్నం రెడ్డి రమణారెడ్డి, వెన్నా శ్రీనివాసరెడ్డి, తరుణ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

జగన్‌పై దాడి హేయమైన చర్య

మండల కన్వీనర్ సిద్దాడపు గాంధీ, సీనియర్ నాయకుడు కొమ్మినేని వెంకటేశ్వర్లు




గురజాలలో మాట్లాడుతున్న గాంధీ, కేవీ, అన్నారావు

గురజాల : ప్రజాదరణ కలిగిన ముఖ్యమంత్రి సీఎం జగన్‌మోహన్‌రెడ్డిపై రాళ్ల దాడి హేయమైన చర్య అని, దీనిని అన్ని వర్గాలు ముక్తకంఠంతో ఖండించాలని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ సిద్దాడపు గాంధీ, సీనియర్ నాయకుడు కొమ్మినేని వెంకటేశ్వర్లు (కేవీ), పట్టణ కన్వీనర్ కుక్కమూడి అన్నారావు అన్నారు. వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఆదివారం వారు మీడియాతో మాట్లాడుతూ విజయవాడలో రోడ్ షో జరుగుతున్న సమయంలో రాళ్ల దాడి చేయడం బాధాకరమన్నారు. జగన్ మోహన్‌రెడ్డిని రాజకీయంగా ఎదుర్కోలేకనే ప్రతిపక్షాలు ఈ తరహా దాడులు చేయించడం దురదృష్టకరమన్నారు. ఈ కార్యక్రమంలో బత్తుల తిమ్మరాజు, చర్లగుడిపాడు సర్పంచ్ బత్తుల ప్రసాద్, మాజీ ఎంపీపీ వి అమరారెడ్డి, కొమ్మినేని బుజ్జి, ఎస్ రామిరెడ్డి, మంచి అంజి, శ్రీను, నీలంరాజు, బాలకృష్ణారెడ్డి తదితరులున్నారు.

సీఎం జగన్‌పై దాడి హేయం

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై జరిగిన దాడిని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు ముక్తకంఠంతో ఖండించారు. ఇది ఖచ్చితంగా విపక్షాల పనేనని ఆరోపించారు. ప్రజలు విపక్షాలు చేస్తున్న పనులన్నింటినీ గమనిస్తున్నారని, ఇలాంటి రాజకీయాలు చేసే వారికి ప్రజలు ఓట్లతో బుద్ధి చెప్పి ఇంటికి పంపుతారన్నారు.


ఆదరణ చూడలేకే దాడి



సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి వస్తున్న ప్రజాదారణ చూడలేక ప్రతిపక్షలు చేసిన దాడే. ప్రతి గ్రామంలో సీఎం జగన్ చేపట్టిన మేమంతా సిద్ధం బస్సు యాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. ప్రతి గ్రామంలో ప్రజలు నీరాజనాలు పట్టడం మింగుడు పడకపోవడంతో ప్రతిపక్ష పార్టీలు ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నాయి.

– అంగిరేకుల ఆది సురేష్, బిసి వెల్ఫేర్ జె.ఏ.సీ రాష్ట్ర అధ్యక్షుడు


కవ్వింపు చర్యలు మానుకోవాలి



ఎన్నికల ప్రచారంలో ఉన్న సీఎం పై రాళ్లతో దాడి చేయడం మంచి పద్ధతి కాదు. దాడి చేసినంత మాత్రాన పిరికితనంతో వెనక్కి తగ్గే వ్యక్తి కాదు. ఇలాంటి దాడులు చేసి భయభ్రాంతులకు గురిచేస్తే వెనక్కి తగ్గుతారని అనుకోవడం వారి భ్రమ. రానున్న ఎన్నికల్లో గెలుపు వైఎస్సార్‌సీపీదే. ఈ విజయాన్ని ఎవరూ ఆపలేరు. ఇటువంటి కవ్వింపు చర్యలు మానుకుంటే మంచిది.

– ఇంటూరి బాబ్జినందా, నాయిబ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు

కుట్రపూరితమైన చర్య



ఎన్నికల ప్రచారం జరుగుతున్న సమయంలో సీఎం జగనమోహన్‌రెడ్డిపై రాళ్లతో దాడి చేయడం కుట్రపూరితమైన చర్య. దమ్ము, ధైర్యం ఉంటే ప్రజాక్షేత్రంలో పోరాడాలి కానీ, ఇలా రాజకీయాలు చేయడం తగదు. ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం అయితే సహించేది లేదు. కుట్రపూరితమైన రాజకీయాలు మానుకోవాలి.

– గూడూరు నాని ముదిరాజు, ముదిరాజు యువసేన రాష్ట్ర అధ్యక్షుడు

సీఎం జగన్‌పై దాడి అరాచకానికి పరాకాష్ట



మాట్లాడుతున్న దుర్గిమార్కెట్ యార్డు వైస్ చైర్మన్ ఆదూరి ఇన్నారెడ్డి, నేతలు

రెంటచింతల : ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిపై టీడీపీ మూకలు దాడి చేయడం అరాచకానికి పరాకాష్ట అని వైఎస్సార్ సీపీ నాయకులు, దుర్గిమార్కెట్ యార్డు వైస్ చైర్మన్ ఆదూరి ఇన్నారెడ్డి అన్నారు. ఆదివారం గ్రామ పంచాయితి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ చేపట్టిన మేమంతా సిద్ధం బస్సు యాత్రకు రాష్ట్రవ్యాప్తంగా వస్తున్న ప్రజాదరణ చూసి తట్టుకోలేక టీడీపీ నాయకులు, గుండాలు పథకం ప్రకారమే రాళ్లదాడి చేశారని మండిపడ్డారు. సీఎం జగన్ బస్సుయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, ఓర్వలేక టీడీపీ నేతలు ఈ నీచమైన చర్యకు పాల్పడ్డారన్నారు. ఎన్నికలకు ముందే కూటమికి ఓటమి భయం పట్టుకుందని దీంతో వారు కుట్రలు, కుతంత్రాలతో రాష్ట్రవ్యాప్తంగా దాడులకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఈ సమావేశంలో వైఎస్సార్ సీపీ నాయకులు పేర్ల ముత్తయ్య, ఏరువ ప్రతాప్‌రెడ్డి, గాదె కిరీటిరెడ్డి, గంజి బాలరెడ్డి, ఆదూరి సాగర్‌రెడ్డి, వి. విజయభాస్కర్‌రెడ్డి తదితరులున్నారు.

జగన్‌పై దాడి వెనుక చంద్రబాబు కుట్ర

దాచేపల్లిలో వైఎస్సార్‌సీపీ శ్రేణుల ర్యాలీ



దాచేపల్లిలో వైఎస్సార్‌సీపీ నేతల ర్యాలీ

దాచేపల్లి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై జరిగిన దాడి వెనుక చంద్రబాబు హస్తం ఉందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యుడు కొప్పుల సాంబయ్య అన్నారు. సీఎం జగన్‌పై దాడిని నేతలు ఖండించారు. దాచేపల్లిలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఆదివారం ర్యాలీ చేసి ఆందోళన చేపట్టారు. చంద్రబాబు ఎన్నికల్లో గెలవలేక సీఎం జగన్‌పై కుట్రలు చేస్తున్నారని సాంబయ్య చెప్పారు. దాడులు చేసి ఎన్నికల్లో గెలవలేరని, సంక్షేమం, అభివృద్ధి చేసిన నాయకుల్నే ప్రజలు ఆదరిస్తారన్నారు. జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యుడు మందపాటి రమేష్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు చేస్తున్న దుర్మార్గమైన కుట్రలు రాష్ట్ర ప్రజలంతా గమనిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ మాజీ కన్వీనర్ మునగా పున్నారావు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు మూలగొండ్ల ప్రకాష్‌రెడ్డి, పార్టీ పట్టణ, మండల కన్వీనర్లు షేక్ సుభానీ, కోట కృష్ణ, మాజీ సర్పంచ మందపాటి రమేష్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ జాకీర్‌హుస్సేన్, మైనార్టీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ ఖాదర్‌భాషా, నాయకులు కుందురు తిరుపతిరెడ్డి, వేముల శ్రీహరి, దాచేపల్లి సైదారావు, మునగా శ్రీనివాసరావు, కొమ్ము బుజ్జి, పానాది వెంకటనారాయణ, షేక్ సైదా, జంగాల సింగరయ్యాయాదవ్, షేక్ దాడీ, మునగా వెంకీ, ముంద్రా శ్రీనివాసరావు, అంజి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలు



దుర్గి : మండల కేంద్రమైన దుర్గి, పలు గ్రామాల్లో శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. దుర్గిలోని అయ్యప్ప స్వామి ఆలయంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ నిర్వాహకుడు యకటీల బుచ్చిబాబు ఆధ్వర్యంలో స్వామి వారికి అభిషేకాలు నిర్వహించారు. స్వామి వారికి 18 రకాల పండ్లతో అభిషేకాలు చేశారు. స్వామి వారికి వైభవంగా పడిపూజా కార్యక్రమం నిర్వహించారు. రాత్రి స్వామి వారిని ఊరేగించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ శెట్టిపల్లి యలమంద, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు యకటీల నర్సయ్య, మాజీ ఎఎంసి చైర్మన్ వెలిదండి గోపాల్, యకటీల చిన్నబ్బాయి, గూడా రామకృష్ణ, నారాయణ శ్రీనివాసరావు, కటకం వెంకటేశ్వర్లు, చెన్నుపాటి అనంతరామయ్య, జంగా కొండలు, యకటీల శ్రీను, శెట్టిపల్లి కోటేశ్వరరావు, కటకం నాగేంద్రబాబు పలువురు పాల్గొన్నారు.